

జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కౌల్పూర్ సర్పంచ్ భర్త గబ్బర్ సింగ్



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మంథని గ్రామ కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

ఆర్మూర్, నవంబర్13: అంకాపూర్‌లో ఎమ్మెల్యే నివాసంలో సోమవారం నందిపేట మండలం కౌల్పూర్ సర్పంచ్ భర్త గబ్బర్‌సింగ్ తిరిగి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులతోపాటు యువసేన యూత్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, బుల్స్, ఇగెల్స్, అరుంధతీ, న్యూప్లాట్స్ యూత్ సభ్యులు, ముదిరాజ్ సంఘం, పూసల సంఘం, మాల, మాదిగ సంఘాల ప్రతినిధులు, సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తామంతా జీవన్‌రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతూ బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. నందిపేట, డొంకేశ్వర్ మండలాల ప్రైవేట్ బస్ అసోసియేషన్ సభ్యులు, మాక్లూర్ మండలం బోర్గాం (కే) గ్రామంలోని గాంధీనగర్ కాలనీ సభ్యులు, మాక్లూర్ మండలం బొంకన్‌పల్లి గ్రామంలోని బీఎస్పీకి చెందిన పలువురు నాయకులు ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

ఆర్మూర్, నవంబర్13: నియోజకవర్గంలో ఆదివారం దీపావళి వేడులను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇండ్లు, వ్యాపార సముదాయాల్లో లక్ష్మి పూజలు నిర్వహించి పటాకులు కాల్చారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలను నిర్వహించారు. ఇంటి ఎదుట పటాకులు కాల్చారు. ఆర్మూర్ పట్టణంతోపాటు వివిధ మండలాలల నుంచి వచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు జీవన్‌రెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో అంకాపూర్ సర్పంచ్ కిశోర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పండిత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



అంకాపూర్‌లోని తన నివాసం వద్ద పటాకులు కాలుస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**పట్టణంలో..**

ఆర్మూర్‌టౌన్, నవంబర్13: పట్టణంలోని వ్యాపార సముదాయాలు, గృహాల్లో లక్ష్మీపూజలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ అమ్మవారికి దీపారధన చేశారు. ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. అనంతరం చిన్నాపెద్దా తేడా లేకుండా పటాకులు కాల్చారు.

**మాక్లూర్ మండలంలో ..**

మాక్లూర్, నవంబర్13: మండలంలో ప్రజలు దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. వ్యాపార సముదాయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అరటిచెట్లతోపాటు, బంతిపూలతో అందంగా అలంకరణ చేశారు. రాత్రివేళలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి ,సేమియాలను ఆరగించారు.

# ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి గెలవాలని పూజలు

ఆర్మూర్, నవంబర్13: ఎమ్మెల్యేగా ఆశన్నగారి జీవన్‌రెడ్డి మూడో సారి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ సోమవారం భారత జాగృతి ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ మక్కల సాయినాథ్ ఆధ్వర్యంలో వంద మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అందజేసిన ప్రసాదంతో జాగృతి నాయకులు అక్కడి నుంచి ర్యాలీగా ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ఆలయం నుంచి తీసుకొచ్చిన ప్రసాదాన్ని రాష్ట్ర నాయకుడు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, భారత జాగృతి నాయకులు నిరగొండ సాయిలు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు దండుగుల నాయుడు, డొంకేశ్వర్, ఆర్మూర్ మండలాల అధ్యక్షులు పోగరి సంజీవ్, నవీన్‌యాదవ్, యూత్ నాయకులు భూమేశ్, అల్లేపు రాకేశ్, శరత్, నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసాదాన్ని రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డికి అందజేస్తున్న జాగృతి నాయకులు

## వేములవాడలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పూజలు




పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న జీవన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

ఆర్మూర్, నవంబర్13: వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు జీవన్‌రెడ్డిని శాలువా కప్పి, స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

## శివాలయంలో..



స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రజితారెడ్డి

ఆర్మూర్ టౌన్, నవంబర్13: పట్టణంలోని నవనాథ్ సిద్దేశ్వర శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివాలయంలో భక్తులతోపాటు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి పాల్గొని స్వామివారికి అభిషేకం, హారతి కార్యక్రమం నిర్వహించారు. గుట్టపై స్వామివారి పల్లకీసేవలో ఎమ్మెల్యే సతీమణి రజితారెడ్డి పాల్గొన్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదం స్వీకరించారు.

## ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వాహనం తనిఖీ



జీవన్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారులు

ఆర్మూర్, నవంబర్13: ఆర్మూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్మూర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు ఎమ్మెల్యే వాహన శ్రేణిని ఆపి తనిఖీ చేశారు. జీవన్‌రెడ్డి వెంటనే వాహనంలోంచి కిందికి దిగి వారికి సహకరించారు. దీంతో ఎన్నికల అధికారులు, పోలీసులు జీవన్‌రెడ్డి ప్రయాణిస్తున్న వాహనంతోపాటు కాన్వాయ్‌లోని వాహనాలను తనిఖీ చేసి పంపించారు.

## ఐదు నామినేషన్ల తిరస్కరణ

ఆర్మూర్ టౌన్, నవంబర్13: నియోజకవర్గ నామినేషన్ల స్ర్కూటినీ సోమవారం సాయంత్రం ముగిసింది. ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు 26 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు మొత్తం 43 నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. అందులో ఐదు నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉందన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

ఆర్మూర్, నవంబర్13: ఆర్మూర్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న 26 మందిని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సురేశ్‌బాబు తెలిపారు. దీపావళి సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని పేకాట స్థావరాలపై దాడులు చేసి పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.56వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

**THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN**
**E.P.NO. 02 OF 2023 IN OS.NO. 52 OF 2017**

**Between:** Sunnam Rangaiah ....Decree holder
And
Pola Malla Reddy ... Judgment Debtor

**Public Auction in court premises with regard to Agriculture land shown below schedule**

Public notice, informed to the public that on 29-12-2023 at 10:30 AM, the Hon'ble Senior Civil Judge Bodhan is going to conduct an open public auction of the below mentioned EP.No. 2/2023 schedule agricultural land of the Judgment debtor by name Sri.Pola Mallareddy, S/o. Pola Narsimha Reddy, aged 66 years, Occupation: Agriculture, R/o.Behind ZPHS School, Yedapally (V), Yedapally (M), Nizamabad district.

**EP SCHEDULE LAND**

The agriculture land bearing
Sy.No.1142/P/2 admeasuring 1 Acre 0.06 gunta,
Sy.No.1143/P/2 admeasuring 0.22 gunta,
Sy.No.1144/P/1 admeasuring 0.16 gunta,
Sy.No.1144/P/2 admeasuring 1 acre
In all total 3 acres 0.44 gunta situated at Yedapally (V), Yedapally (M), Nizamabad district, comprised in one block, **Bounded by:** **East:** Land of Dharmareddy, **West:** Land of Pola Saraswathi, **North:** Land of Deradi Gangaram, **South:** Land of Pola Gopal Reddy,

The interested person or reasons to be participate in public auction in the court premises on 29-12-2023 at 10:30 Am in the above said court action in the said court premises.

Date:12-11-2023

**Sd/- V.SANGAM**, B.Com.,LL.b, Advocate,
Pragathi Nagar, Bodhan 503185, Cell: 94403 54439

**పత్రిక ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునదేమనగా నా క్లయింట్ శ్రీమతి లలిత భర్త: డా॥కె.శివప్ప, నివాసం: ఇం.నెం.1-4-782, గోశాల రోడ్డు, బోధన్ పట్టణం, నిజామాబాద్ జిల్లా గారు తను నివాసముంటున్న ఆర్.సి.సి. ఇల్లు నెం.1-4-782 (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు పెంట్ హౌస్) 393.22 చదరపు గజాల విస్తీర్ణం, గోశాల రోడ్డు, బోధన్ పట్టణంలో కలది. దీనికి హద్దులు: తూర్పు: వీరేశలింగం పార్కు మరియు రోడ్డు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరము: 15 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, దక్షిణము: శ్రీ దేశి రెడ్డి వెంకట రెడ్డి, ఇప్పుడు దేశి రెడ్డి సురేంధర్ రెడ్డి మరియు సుధాకర్ రెడ్డి గార్ల ఇల్లు.
ను తన భర్త డా.కె.శివప్ప పేరున ప్లాటు కొనుగోళ్ళు చేసి, తను, తన భర్త పిల్లల నివాసం కోసం తన డబ్బులతో ఇల్లు నిర్మాణం చేసినది, కాని ఎవరికి అమ్మటానికి కాని, దానం చెయ్యటానికి కాని నిర్మించలేదని డిక్లేర్ చెయ్యాలని, పైన తెలిపిన ఇల్లును అన్యాక్రాంతం చెయ్యరాదని, తన భర్త డా.కె.శివప్ప తండ్రి కొటిగారి వీర సంగప్ప, ప్రస్తుత నివాసము ప్లాట్ నెం. 1821, గోదావరి కట్స్ దగ్గర, ప్రగతి నగర్, బాచుపల్లి (మం), మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, సెల్ నెం.9440476413 మరియు తన కూతురు శ్రీమతి అంబిక, భర్త: పి.రవి కుమార్, నివాసం: ఇ.నెం.4-91, రోడ్డు నెం.66 భాగిర్తా కాలని, మహబూబ్‌నగర్ సిటి, సెల్ నెం. 9642224130 మరియు మహ్మద్ రఫిక్ హుస్సెన్, తండ్రి: మహ్మద్ అలీ అహ్మద్, నివాసం: ఇ.నెం.1-4-752, గోశాల రోడ్డు, బోధన్ పట్టణం గార్లపై శ్రీ గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, బోధన్ నందు దావా ఓ.ఎస్.నెం. 217/2023 వేసి, తన భర్త పైన తెలిపిన ఇంట్లో నుండి వెళ్ళగొట్ట కూడదని, పై వారు ఎవరు కూడా పైన తెలిపిన ఇల్లులోని ఏ భాగము కూడ అమ్మకము, కొనుగోళ్ళు వ్యవహారము (అన్యక్రాంతం) ఏ రూపంలో కూడా చెయ్యరాదని, తేది: 01-11-2023న కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. I.A.No. 591/2023 మరియు I.A.No.592/2023 in O.S.No. 217/2023, కావున ఎవరు కూడా పైన తెలిపిన ఇంటిని కొనుగోళ్ళు, అమ్మకపు వ్యవహారం చెయ్యకూడదని బహిరంగంగా తెలుపనైనది, ఒకవేళ ఎవరైన పైన తెలిపిన ఇంటికి సంబంధించి కొనుగోళ్ళు, అమ్మకం వ్యవహారం చేసినట్లయితే అట్టి కొనుగోళ్ళు, అమ్మకపు వ్యవహారము చెల్లనేరదని తెలుపనైనది.
తేది: 12-11-2023.

**సం/- వి.సంగం,** న్యాయవాది
ప్రగతి నగర్, బోధన్, నిజామాబాద్, సెల్:9440354439